# మోహతిమిరం

- డాక్టర్ ధేనువకొండ శ్రీరామమూర్తి



ఎవరికైనా కావలసింది సుఖం. సుఖంగా వున్నపుడైనా తృప్తి చెందక ఇంకా దేనికో వెతకడం జీవన సహజం. మానవ మేధో పొరల అరల మధ్య మోహ తమస్సు కప్పిన ఆలోచనా బీజం వృక్షంలా పెరిగి శాఖోపశాఖలై ఏమేమో అయిపోతాయి.

**సంపంగి వీధిబడిలో చదివినా చాలా తెలివైనది చురుకైనది. అందరితో కలుపుగోలుగా వుండటం, చాకచక్యంగా మాట్లాడటం, ఎవరి అవసరానికైనా సహాయంగా నిల్చోవడంతో నలుగురూ మెచ్చుకుంటుంటారు. పడమటి వైపు నుంచి తూర్పు కోస్తా తీర పట్టణానికి వలస వచ్చిన చేనేత కుటుంబం వీరిది. బ్రతుకు తెరువుకు చేనేతను ఆశ్రయించారు. ఈ పట్టణంలో దాదాపు అందరి వృత్తి చేనేత. కుప్పటం చీరలు, డ్రస్సు మెటీరియల్స్ పాపులర్ కావడంతో చేనేత మంచి డిమాండ్‌లో వుంది.**

కథ

సంపంగి భర్త స్వయాన మేనమామ. అమ్మకు తమ్ముడు. పెండ్లి అయిన మొదట్లో బాగానే వున్నా, తమకు తెలిసిన రెండు మూడు కుటుంబాలలో కొందరు పిల్లలు అంగవైకల్యం, మానసిక దౌర్బల్యం కలిగివుండటం, మేనరికం వల్లనే వారికి అలా అయిందని తెలిసిన దగ్గరనుంచి అతనిపట్ల ప్రేమ వున్నా సాంసారిక సౌఖ్యానికి సంపంగి అడ్డు చెబుతూ వస్తోంది.

సంపంగి భర్త కొంచెం మెతక, అమాయకంగా వుంటాడు. తన పని తాను చేసుకుపోతుంటాడు. ఎవరితో కలిసి వుండడు.

సంపంగి చుట్టుపక్కలవారిని కలుపుకొని 'చిట్'లు నిర్వహిస్తుంటుంది. చిన్న చిన్న మొత్తాలు కావడంతో అందరూ మదుపు చేసేవారు. ఇటు నేత పని అటు 'చిట్లు' వ్యాపారంతో తీరికలేని వ్యాపకం సంపంగికి.

మాస్టర్ వీవరు డ్రస్సులకు, చీరలకు డిజైన్ కూర్చి ఇచ్చాక వాటికి కావలసిన నూలు చిలపలు, లడ్డీలు ముందుగా ఇస్తాడు తీసుకరావడానికి ఎవరికి వీలైతే వారు వెళ్ళి తెచ్చుకుంటారు, మాస్టర్ వీవరు పోషణలో అనేక మగ్గాలు వుంటాయి. ఆ డిజైన్ బట్టి అనేక నెలలు మగ్గం మీదనే నేస్తుంటారు. వారి పెట్టుబడులు అన్నీ ముందుగానే మాస్టర్ వీవర్ ఇస్తుంటారు. ఎడ్వాన్సులు, మొత్తం సెటిల్‌మెంట్‌కు మాత్రం సంపంగి వెళ్తుంది.

యజమాని బిజినెస్ పని మీద బయటివూరు వెళ్ళినప్పుడు నమ్మకమైన సహాయకుడు భాస్కరం అన్ని పనులు బాధ్యతగా చూసుకుంటాడు. ఆరోజు కొత్త డిజైన్ సంపంగికి వివరించి, నూలు లడ్డీలు అందిస్తూ భాస్కరం తన చేతులతో సంపంగి భుజాలను సుతారంగా తాకాడు. సంపంగికి ఆ స్పర్శ ఝల్లుమన్నది. ఒక్కసారిగా కళ్లెత్తి చూసి దించుకున్నది. చేతిలోని నూలు చిలపలు జారిపడ్డాయి. ఇద్దరూ వంగి అందుకోబోయారు. మరలా అదే స్పర్శ తమాయించుకోలేకపోయింది.

ఒక్కసారిగా దగ్గరకు తీసుకొని హత్తుకొని వదిలాడు. అనిర్వచనీయమైన స్పందన. ఒకరినొకరు గుర్తించి కలుసుకున్నట్లయింది. ప్రేమ సౌఖ్యాలను బాధలను భయాలను మనసే కల్పిస్తోంది. ఇన్నాళ్ళు లేని ఈ మహత్తర అనుభవానికి పులకించిపోయింది.

ఊహల్లో తేలిపోయింది సంపంగి.

అంతరాళాల్లో ఏదో తీగను మీటిన స్పందన.

ఇన్నేళ్లుగా తిరుగుతూ అసలు సుఖమేదో మరచి క్రమబద్ధమై జ్వలించి గాఢ సుషుప్తిలోకి వెళ్ళినట్లయింది.

***

'ఆసు' తిప్పుతున్న సంపంగి మనస్సు మనస్సులో లేదు. వేగంగా వెళ్ళి మరలా మరలా భాస్కరాన్ని తాకాలని,

కలుసుకోవాలని ప్రతి నిముషం దహించివేస్తున్నది. 'ఆసు' తిప్పటం ఆపి వెళ్ళింది. మాస్టర్ వీవర్ కుటుంబం ఊరెళ్ళారు. తిరిగి రాలేదు. ఇంట్లో గోడౌన్‌లోను ఎవరూ లేరు.

సంపంగి లోనికి రాగానే భాస్కరం తలుపేశాడు. దొడ్లోకి తీసుకవెళ్ళాడు. రాతి బల్లమీద కూర్చోబెట్టాడు.

పండువెన్నెల. సంపంగి ఒళ్ళంతా వేడెక్కింది. దగ్గరకు తీసుకొని శృంగారచేష్టలు మొదలెట్టాడు. వివశురాలైంది సంపంగి.

ఇన్నాళ్ళు వున్న శూన్య స్థితి నుంచి ఏదో పొందుతున్న అనుభూతి. ఏమిటాకర్షణ? ఏమిటా ఆశ? ఈ ఐదు నిమిషాలలో మనసుకే అర్థమయే ఏదో భాషలో ఏదో ఆనందం, అనుభవంలోకి వచ్చినట్లయింది సంపంగికి.

మనస్సు నిర్మలమై తేలికై యింటికి చేరింది సంపంగి.

***

జక్కావారి వీధిలో నేత కుటుంబాలు వీధి నిండా 'మొల' నిలేసి పడుగుల్ని పేర్చి దాన్ని 'పన్నీ'తో అన్ని పోగులు సరిగా వున్నాయో లేదో చూసుకుంటూ 'పన్నీ'తో లాగుతూ పోగులు సరిచేసుకుంటూ పూర్తి అయాక 'దోనె' చుట్టు వేసి మగ్గం మీదకు ఎక్కిస్తారు. అలాంటి బిజీ వేళలు తప్పించి వీలు చూచుకొని కబురంపుతూ భాస్కరంతో కాలక్షేపం చేస్తుండేది. తీరని వ్యామోహమైంది సంపంగికి. 'చీట్లు' కార్యకలాపాలు చక్కగానే కొనసాగిస్తున్నది. ఇంకా కొంచెం హుషారుపాలు ఎక్కువ అయింది సంపంగిలో.

"ఏమేవ్, గట్టు దాటినట్టున్నావు. జాగ్రత్త" హెచ్చరికగా పక్కింటావిడ అంది.

"ఏందమ్మోవ్, చీటీ పాటల కోసం, ఆళ్ళు ఈళ్ళు వస్తుంటారు, నీ అనుమానం చూపులు పడితే, నా సంసారం ఖతం" తడబడుతూ అంది.

సంపంగి లోనికి రాగానే భాస్కరం తలుపేశాడు. దొడ్లోకి తీసుకవెళ్ళాడు. రాతి బల్లమీద కూర్చోబెట్టాడు. పండువెన్నెల. సంపంగి ఒళ్ళంతా వేడెక్కింది. దగ్గరకు తీసుకొని శృంగార చేష్టలు మొదలెట్టాడు. వివశురాలైంది సంపంగి.
ఇన్నాళ్ళు వున్న శూన్య స్థితి నుంచి ఏదో పొందుతున్న అనుభూతి. ఏమిటాకర్షణ? ఏమిటా ఆశ? ఈ ఐదు నిమిషాలలో మనసుకే అర్థమయే ఏదో భాషలో ఏదో ఆనందం, అనుభవం లోకి వచ్చినట్లయింది సంపంగికి.

తన మనస్సులో గిలి మొదలయింది. తన మనసులోని విషయం పైకి పొక్కిందా? అంటే తమను గమనిస్తున్నారని అనుమానమొచ్చింది.


ఆహార నిద్ర భయ మైథునాలు అందరికీ మామూలే కొందరిలో నిగూఢంగా వున్నా నిశిత పరిశీలనలో తడబడుతుంటాయి. ఆయా వ్యక్తుల ప్రవర్తన కదలికలు పట్టిస్తుంటాయి.

***

కుందేరు కాలువ పక్కనే దేవళం. ఆరోజు తిరుణాల ఇసుకతిన్నెలు రెల్లు దుబ్బులతో కుందేరు నిండి వుంటుంది. రెల్లు దుబ్బుల మధ్యలో శృంగార జంటలు, వేశ్యాప్రవృత్త వ్యక్తులు తారసపడుతుంటారు. ఎవరి ఉత్సాహం వారిది విచ్చలవిడితనం వెల్లివిరుస్తుంది. చలిపొద్దు, నులిదీపకాంతులు. పౌర్ణమి కావడంతో వెన్నెల కాముకులలో వేడిని పుట్టిస్తుంది. అక్కడ స్త్రీ పురుషుల మధ్య సంబంధం ప్రకృతిలో లీనమై సహజమైపోతుంది. మనషుల స్వభావ రూపురేఖలు మారిపోతాయి.

విలువ కట్టలేని ఆనందం క్షణాలలో లభిస్తుంది అనేక మందిలో తిరుణాల సంబరం కొందరిలో ఆనందాన్ని మరికొందరిలో జీవన విషాదాన్ని నింపుతుంది.

వ్యక్తి మనస్సులో అజ్ఞాత మనస్సు అనే పొరకింద, అనేక ఆశలు, జ్ఞాపకాలు, ఊహాలు,



కోర్కెలను బుద్ధి తనలో పదిలపరుచుకుంటుంది. చాలా లోతుగా చాలా ఎత్తుగా విస్తరించి లోలోపల ఇమిడిపోతుంది. అవకాశం వచ్చినప్పుడు ప్రజ్వరిల్లి దహిస్తుంది. ఈ క్షణంలో సంపంగి భర్తలో ప్రాకృతిక కామం పురివిప్పింది కుందేరు కాలువ ప్రకృతి తిరుణాల సందర్భం సహకరించింది. మగ్గాల ఝుంఝూటాల్లోంచి రాట్నాల దారాల్లోంచి బయల్పడిన భావనా వస్త్రం బయల్పడింది జీవిత చక్రంలోంచి చిక్కుల 'పడుగు' అయింది.

వెన్నెల కలసిన చీకటి చల్లారింది.

***

ఏమేవ్ సంపంగీ! భద్రంగా వుండు. అసలే రోజులు బాగాలేవు. భాస్కరంగాడుత్త సన్నాసోడు. చెడ తిరుగుతాడంట! ఏవో మాయదారి జబ్బులు వాడి దగ్గరున్నాయట! హెచ్చరిస్తూ పక్కింటావిడ అంది.

"చాల్లేవమ్మో నోరు కట్టేశుకో" కోపంగా సమాధానమిచ్చింది సంపంగి.

"అందరూ ఆ నోట, ఆ నోట అనుకుంటుంటే, అయినదానివి కనుక చెప్తున్నా, నాదేం పోయింది, నువ్వెవడితో పోతే నాకేంటి! జబ్బు మనిషోడు కనుక జాగ్రత్త చెప్తున్నా" గట్టిగానే అంది.

స్త్రీ పురుషులలో ఇద్దరూ వివాహం ద్వారా పరిపూర్ణత సాధించామనుకునేవాళ్ళే. వివాహేతర సంబంధాలతోనే పేచి. అయితె అది ఒక్కొక్కరిలో ఒక్కోరకంగా ప్రతిబింబిస్తుంది. ఆనందకరమైన అవకాశాలు ఏర్పరచుకోవడానికి జీవితంలో అనేక సందర్భాలు మన ముందు వుంటాయి. నిర్నిబంధమైన స్వేచ్ఛ ఈ అవకాశాలు తన మనస్సుకు ప్రవృత్తికి అనుకూలంగా మలచుకోవడం మనిషి ప్రవృత్తిపై ఆధారపడి వుంటుంది.

సంపంగి భాస్కరం పట్ల ఆకర్షితురాలైంది. అతని సమాగమం మనస్సును లాగేస్తుంది. దేని మీద మనస్సు పోవడం లేదు. అతనికి ఏదో జబ్బు అని హెచ్చరికలు వస్తున్నాయి ఒక్కొక్కరు వచ్చి హెచ్చరించి వెళ్తున్నారు.

కేవలం తన మనస్సులోని సందేహం వల్ల భర్తను దూరంగా వుంచేసింది. యుక్తవయస్సు కోర్కె వ్యక్తి పట్ల ఆకర్షితురాలవడం మనస్సు కకావికలయింది.

***

సంపంగి భర్త పక్కగా చేరి మంచం మీద కూర్చొంది చేతివేళ్ళు తలజుత్తులోనికి పోనిచ్చి కదిలించింది.

"మామా! పిల్లలు కావాలనిపిస్తున్నది" గోముగా అంది సంపంగి.

"అయితే మరి నన్ను దూరం వుంచుతుంటివే?" మెల్లిగా అన్నాడు.

చేత్తో గడ్డమెత్తి కళ్ళలోకి చూసింది.

"రాజమ్మ పిల్లాడు, వెంకటరత్నం పిల్లను చూసి భయమేస్తుంది. నడవలేరు, మెడ నిలపలేరు, మాటాడలేరు. మేనరికం మూడే అట్లా అయిందని డాక్టర్లు చెప్పారుట, మన పిల్లలు అట్లా పుడితే? మంది కూడా మేనరికమాయే!"

"మరి పెళ్ళికి ముందే చెప్పాల్సింది"

"ఈ విషయాలు పెళ్ళికి ముందే తెలుస్తాయా ఏంది?"

"నీ భయంగాని అందరికి అట్లా అవుతుందా ఏమిటి? ఎంత మందికి మంచి పిల్లలు లేరు. అంతా మన కర్మ! నన్ను దూరంగా వుంచుతుంటివి, నీ పెడ ఆలోచనల్లకు నేను పక్క చేలో గడ్డి తినాల్సొస్తున్నది. నా కర్మ".

'సంపంగీ' మెల్లిగా పిల్చాడు. భుజం చుట్టూ చేయి వేయబోయాడు దూరంగా జరిగింది సంపంగి.
'తాకొద్దు... వూహు.' అంది.
నేత్రాలలో దాగిన పాపపు లిప్స మనస్సు నిండా జ్ఞాపకాల గాయాలు
విదగ్ధ భావనాగ్ని జ్వాలలు మనస్సు మెత్తగా మూలిగింది "ఆరోగ్యం జాగ్రత్త!, డాక్టరుకు చూపించుకో!!" అంటూ వడివడిగా పరుగులాంటి నడకతో వెళ్ళింది సంపంగి.

"108 వ్యాను డాక్టరు బాబు కూడా అందరిలో అట్లా జరగదని ఎప్పుడో ఎవరికో జరుగుతుందని చెప్పాడు. కాన్పులో పొరపాట్లకు కూడా అట్లా అవుతుందని చెప్పాడు. ఇక బుద్ధొచ్చిందని" చెంపలేసుకుంది.

"బుద్ధొచ్చిందన్నావు బాగుందిగాని నా ప్రాణం బాగాలేదు నాలుగు రోజుల నుండి జ్వరం వస్తున్నది" బాధగా అన్నాడు.

భర్త వొంటి మీద చేయి వేసి చూసింది మాడిపోతున్నది జ్వరం బాగా వుంది అనిపించింది. కొద్ది కొద్దిగా దగ్గుతున్నాడు రాత్రి పొద్దుబోయింది. ఏవో దినుసులేసి కషాయం కాచి యిచ్చింది.

పొద్దునే చూసింది. జ్వరం తగ్గలేదు. ఆసుపత్రి తీసుకెళ్ళి ఇంజక్షనులు ఇప్పించి మందులు తెచ్చింది.

***

అమావాస్యనాడు నేతపనివారు ఏ పని చేయరు. చెట్లకింద కబుర్లు చెప్పుకుంటు తీరుబాటుగా వుంటారు ఇష్టమైన పదార్థాలు చెప్పి చేయించుకుంటారు.

ఆదివారం కావడంతో సంత కూడా వుంది. సంతకు వెళ్ళి తిరిగి వస్తుంటే భాస్కరం ఎదురుపడ్డాడు. సైకిలు దిగి స్టాండు వేసి సంపంగి పక్కనే వచ్చి నిల్చున్నాడు.

'సంపంగీ' మెల్లిగా పిల్చాడు.

భుజం చుట్టూ చేయి వేయబోయాడు దూరంగా జరిగింది సంపంగి.

'తాకొద్దు... వూహు' అంది.

నేత్రాలలో దాగిన పాపపు లిప్స
మనస్సు నిండా జ్ఞాపకాల గాయాలు
విదగ్ధ భావనాగ్ని జ్వాలలు
మనస్సు మెత్తగా మూలిగింది

"ఆరోగ్యం జాగ్రత్త!, డాక్టరుకు చూపించుకో!!" అంటూ వడివడిగా పరుగులాంటి నడకతో వెళ్ళింది సంపంగి.

సంపంగి ఇంటికి వచ్చింది. భర్తకు జ్వరం తగ్గలేదు బిళ్ళలు మింగించింది. ముఖమంతా గాదరగా వచ్చింది. రాష్‌తో ముఖం అందవిహీనంగా తయారయింది. కొద్దికొద్దిగా దగ్గుతున్నాడు. వెంటనే పెద్దాసుపత్రికి తీసుకవెళ్ళింది. డాక్టర్లు రక్తపరీక్ష చేశారు. స్క్రీనింగ్ టెస్ట్ చేశారు. హెచ్.ఐ.వి. పాజిటివ్‌గా రిపోర్టు వచ్చింది తరువాత పరీక్షలు కూడా అవసరమని రక్త నమూనాలు తీసుకొన్నారు.

సంపంగిలో నిస్పృహ ఆవరించింది. మనస్సు నిండా అశాంతి పరుచుకుంది.

'పక్కచేలో గడ్డి తినాల్సొస్తున్నది' అన్న భర్త మాటలు పదే పదే మార్మోగుతున్నాయి.

ఏవేవో ఊహించుకొని నివారించినందుకు ప్రతిఫలమా? తన ప్రవర్తనే కారణమా? అమాయకంగా వుండే ఆయనలో చీకటి గదులున్నాయని ఊహించలేదు ఆయని బుద్ధిపొరలో, ఊహలుంటాయనే గుర్తించలేకపోయింది. తనలోని కోర్కె తీర్చుకునేందుకు 'తిరుణాల' స్వేచ్ఛా శృంగారాన్ని ఎంచుకున్నాడు. కామం, కోర్కె, ఆర్తి మనిషి మనస్సులో ఆవహించి వుంటుందన్న స్పృహ సంపంగి బుర్రకు తట్టలేదు. తనకు తెలివి, సమర్థత వున్నాయనే అతి విశ్వాసం మొదటికే మోసం తెచ్చింది.